## గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి ముల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల రవిచంద్ర




**శుభోదయం డైనమిక్ న్యూస్ మోతే జూన్ 1** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) మండల అధ్యక్షులు నవిలే నాగరాజు అధ్యక్షతన ఎంపీడీవో తిప్పాని ఆంజనేయులుకి వినతి పత్రం సమర్పించడం జరిగినది అనంతరం మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనాలు 26,000 అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని దానకర్చులకు 30000 రూపాయలు చెల్లించాలని ముఖ్యంగా పంచాయతీ ఉద్యోగ కార్మికుల మెడకు ఉరితాడుగా ఉన్నటువంటి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈరోజు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వినతి పత్రం సమర్పిస్తూ రాబోయే కాలంలో మా సమస్యలు పరిష్కరించిన యెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వట్టికూటి అవిలయ్య, సైదులాబు, వీరయ్య, వీరారెడ్డి నాగమణి అన్ని గ్రామ పంచాయతీల కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## 19 వార్డులో నూతన బోరు నిర్మాణానికి శంకుస్థాపన



**శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్ :** హుజూర్ నగర్ పట్టణంలోని 19వ వార్డు ప్రజల దాహార్తిని తీర్చడానికి మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ నూతన బోరు బోరు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావిస్తూ, ప్రజా సంక్షేమమే పరమావధిగా నిరంతరం సేవా మార్గంలో ముందుకు సాగుతున్న మనసున్న మహారాజు, హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ శ్రీ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ నిజమైన ప్రజానాయకుడిగా 19 వ వార్డు ప్రజల్లో నిలిచారు. ప్రజల సంక్షేమం కోసం ప్రతి క్షణం ఆలోచిస్తూ, మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుధ్య అభివృద్ధి, రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, పేద మరియు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న శ్రీ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ సేవలు మరువలేమని వార్డ్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వాములై ప్రజాసేవకు తమ వంతు సహకారం అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ శ్రీ ఫోర్‌కోతి సంపత్ రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ శ్రీ వల్లపు దాసు కృష్ణ గౌడ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ రఫీ మైనార్టీ నియోజకవర్గ ప్రెసిడెంట్ షేక్ సైదా ల మాజీ కౌన్సిలర్ వల్లపు దాసు ఎల్లమ్మ వెంకటేశ్వర్లు టిడిపి నాయకులు అలీ పొనుగుపాటి సత్యమయ్య శాఖమూరి పవన్ మీరా పాషా ఏడుకొండలు పొన్నాల నాగేశ్వరరావు రాము ప్రేమానందం పయ్యావుల మంగమ్మ నాగుల్ మీరా రఫీ మారగాని శ్రీను టీమ్ 19 సభ్యులు గోకి కార్ నర్సింగ్ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## కార్మికులు ఐక్యంగా ఉండాలి : గన్న చంద్రశేఖర్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్ :** హుజూర్నగర్ మండలం పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ సమావేశమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండడం ద్వారా తమ సమస్యలు త్వరితగతిన పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు . పెయింటింగ్ కార్మికులు నేడు బహుళ అంతస్తుల పై నుండి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇండ్లను రంగురంగులుగా తీర్చిదిద్దుంటారు. వారి జీవితాలు చాలా చిన్న భిన్నంగా ఉంటాయని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని గన్నా చంద్రశేఖర్ డిమాండ్ చేశారు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ హుజూర్నగర్ లో రామస్వామి గట్టు వద్ద నిర్మించిన జి ప్లస్ వన్ ఇళ్లలో నిరుపేదలైనా పెయింటింగ్ కార్మికులకు ఇవ్వాలని ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ సమావేశంలో పెయింటింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చించుకోవాలని కొన్ని తీర్మానాలు చేసుకున్నారు.. అనంతరం నూతన కన్వీనర్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, హుజూర్నగర్ పట్టణ రైతు సంఘం అధ్యక్షులు జక్కుల రమేష్ కన్వీనర్ కమిటీ సభ్యులు తమ్మిశెట్టి రవి సింగం నాగరాజు కాకి సురేష్ గాజనబోయిన రాము ఆవుల నాగేశ్వరరావు పి ప్రశాంత్ నరేష్ ఉపేంద్ర చారి తురకఅంజయ్య ఎస్ కే జాఫర్ తదితరులు పాల్గొన్నారు

## మట్టంపల్లి లో నిర్మించిన సెంట్రల్ -కో ఆపరేటివ్ సొసైటీ బిల్డింగ్..!




**శుభోదయ డైనమిక్ న్యూస్ మఠంపల్లి :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మఠంపల్లి హెడ్ కోటర్ నందు ఉత్తంకుమార్ రెడ్డి హయంలో రూ 80 లక్షల వ్యయంతో నిర్మించిన సెంట్రల్ కో ఆపరేటివ్ సొసైటీ భవనం ను నిర్మించడం జరిగింది. ఈ సెంట్రల్ కోపరేటివ్ సొసైటీ ద్వారా మండలంలో చుట్టుపక్కల ఉన్నటువంటి రైతుల కి కావలసిన ఎరువులు, మరియు సీడ్స్,అందుబాటులో ఉండటమే కాకుండా వారికి వ్యవసాయసంబంధిత పనులు సులువుగా అందుతాయని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కరువు పనులు ముమ్మరం



**శుభోదయ డైనమిక్ న్యూస్, చిలుకూరు, జూన్ 1:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) కింద గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సహజ వనరుల పరిరక్షణ మరియు స్థానిక ప్రజలకు ఉపాధి కల్పన లక్ష్యంగా కరువు నివారణ పనులు చిలుకూరు వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని ప్రధాన కాలువలు, మురుగు మార్గాలు, రహదారుల పక్కన పెరిగిన పొదలు, ముళ్ల చెట్ల తొలగింపు, కాలువల పూడికతీత, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ వంటి పనుల్లో మహిళలు, పురుషులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ పనుల ద్వారా గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా మారడంతో పాటు వర్షాకాలంలో నీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు చేపడుతున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కార్మికులకు స్థానికంగానే ఉపాధి లభిస్తుండగా, గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పన కూడా జరుగుతోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం తమకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటునిస్తోందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తుండగా, ప్రజల సహకారంతో కరువు పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

## మహిళల సంక్షేమం కోసం చట్టాలను మరింత బలోపేతం చేయాలి: జింకల భాస్కర్



**హైదరాబాద్,శుభోదయ డైనమిక్** తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల విజయలక్ష్మిను, మహిళా కమిషన్ సభ్యుడు శ్రీకాంత్ చారి మాతృమూర్తి కాసోజు శంకరమ్మను సామాజిక కార్యకర్త జింకల భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జింకల భాస్కర్ మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతి, సాధికారత కోసం ప్రభుత్వం మరియు సంబంధిత సంస్థలు మరింత కృషి చేయాలని కోరారు. మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలను మరింత పటిష్టంగా అమలు చేయడంతో పాటు, మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపుల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మహిళల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలంగాణ మహిళా కమిషన్ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. మహిళల సమస్యల పరిష్కారానికి కమిషన్ మరింత సమర్థవంతంగా పనిచేసి వారికి న్యాయం అందించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్వహించే అన్ని నియామక పరీక్షలను ఇకపై కంప్యూటర్ ఆధారిత విధానంలోనే (సీబీటీ) నిర్వహిస్తామని చైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. ఈ విధానం ద్వారా నియామక ప్రక్రియలో మరింత భద్రత, పారదర్శకత సాధ్యమవుతుందని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "ప్రస్తుత పరిస్థితుల్లో నియామక పరీక్షల నిర్వహణకు కంప్యూటర్ ఆధారిత విధానమే అత్యుత్తమ మార్గం. సంప్రదాయ ఓఎంఆర్ విధానంతో పోలిస్తే ఇది ఎంతో సురక్షితమైనది. పరీక్షకు గంట ముందు కూడా ప్రశ్నపత్రాన్ని సిద్ధం చేసే వెసులుబాటు ఉంటుంది" అని వివరించారు. కమిషన్‌లో అనేక సంస్కరణలు ప్రవేశపెడుతున్నామని, అభ్యర్థుల్లో విశ్వాసం నింపేందుకు సాంకేతికతను వాడుకుంటున్నామని తెలిపారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలివ్వడం సాధ్యం కాదని, అందుకే పోటీ పరీక్షల్లో కొందరికి నిరాశ తప్పదని ఆయన అన్నారు. కమిషన్‌పై వచ్చే నిరాధార విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పారదర్శకతను పెంచే ఉద్దేశంతో ఇకపై ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తామని ప్రకటించారు.

**మంగళవారం 3 ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల**

నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై ప్రకటన చేసింది. నోటిఫికేషన్‌ల విడుదలతో పాటు పరీక్ష విధానంలో తీసుకురానున్న మార్పులపై టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం కీలక వివరాలను వెల్లడించారు.

## శ్రీనివాసపురం గ్రామపంచాయతీ కార్యాలయంకు వాటర్ ట్యాంకర్ బహుకరణ



**శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్:** హుజూర్ నగర్ మండలం శ్రీనివాస పురం గ్రామపంచాయతీ కార్యాలయం అవసరాల నిమిత్తం స్వర్గీయ పారుపల్లి సత్యనారాయణ జోగామ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు పారుపల్లి పూర్ణ చందర్ రావు భార్య రాజేశ్వరి వాటర్ ట్యాంకర్ బహుమతి గా ఇచ్చినారు. ఇట్టి కార్యక్రమానీ కి సర్పంచ్ కట్ట శ్రీనివాసరావు , ఉప సర్పంచ్ జింకల వీరాంజనేయులు వార్డు సభ్యులు తురక గోపాలరావు గారు రచ్చా సంజీవ్ గాంధీ శాఖమూరి పాపారావు గ్రామ పెద్దలు చావా వీరభద్రం, కట్ట హరీష్, కట్ట సతీష్ , పంచాయతీ కార్యదర్శి కుక్కడపు శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు

## పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎప్పుడు వెన్నంటి ఉంటాను అన్న బి ఆర్ ఎస్...!





**శుభోదయ డైనమిక్ న్యూస్ మఠంపల్లి :** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలో మఠంపల్లి మండల పరిధిలో బిఆర్ఎస్పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు మన్యం శ్రీనివాస్ రెడ్డి మఠంపల్లి స్వగ్రామం భగత్ సింగ్ నగర్ కాలనీలో ఇటీవల అనారోగ్య కారణంగా మరణించిన కమల జాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. మాజీ వార్డ్ మెంబర్ మామిడి సాయిలుగత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నారు. ఇది తెలిసి వారికి పదివేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వల్ల పుదాసు బాలకృష్ణ గౌడ్, మామిడి నరసయ్య, మామిడి సామెల్, మామిడి వీరస్వామి, మామిడి నితిన్, చింతమల్ల ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మఠంపల్లి గ్రామంలో గంగమ్మ జాతరకు హాజరైన పిల్లుట్ల రఘు...!



**శుభోదయ డైనమిక్ న్యూస్ మఠంపల్లి:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మఠంపల్లి గ్రామం లో గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుపుకున్నారు, ఈ గంగమ్మ జాతర ఒక్క యాదవుల కులం మాత్రమే పాల్గొంటుంది, అంటే మిగతా వాళ్ళందరూ హిందువులు కాదా యాదవ్ కులస్తులు యాదవ్ కులస్తుల నిర్వహణ కమిటీగా ఉండి ఈ జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తారు కాబట్టి ఈ జాతర యాదవులదే అనుకోకుండా హిందువులు కూడ గంగమ్మను దర్శించుకుని మొక్కుబడులు చెల్లించి ఆ తల్లి ఆశీస్సులు పొందగలరని మనవి చేస్తూ ఆ గ్రామ ఎదవ కమిటీ సభ్యులు మరియు పెద్దలు, హుజూర్నగర్ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

## దుశర్లలక్ష్మయ్య నివాళులర్పించిన కీసర సంతోష్ రెడ్డి



**శుభోదయ డైనమిక్, మోతె** మోతే మండలం రాఘవపురం సీనియర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుశర్ల లక్ష్మయ్య పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఈ యొక్క కార్యక్రమంలో మీయొక్క కార్యక్రమంలో రాఘవపురం సర్పంచ్ మద్ది మంజుల భాస్కర్ రెడ్డి. రాఘవపురం ఎక్స్ రోడ్ సర్పంచ్ కోల లింగయ్య గౌడ్.. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కోరి పెల్లివిక్రమ్. మండల నాయకులు గ్రామ నాయకులు వార్డ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ కార్యదర్శి కి ఘనంగా వీడ్కోలు



**శుభోదయ డైనమిక్ న్యూస్** మోతే జూన్ 1 మోతె మండల పరిధిలోని విభలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి గా గత నాలుగు సంవత్సరాలు గా విభలాపురం గ్రామ పంచాయతీ కి సేవలదించి బదిలీపై వెళ్తున్న గ్రామ కార్యదర్శి జాల సురేష్ ను ఘనంగా గ్రామ పెద్దలు మాజీ సర్పంచి వీరస్వామి, మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ గ్రామ శాఖ అధ్యక్షులు మైనంపాటి ప్రభాకర్ రెడ్డి , బి ఆర్ యస్ మండల సీనియర్ నాయకులు మొక్క రామ్మూర్తి, మాజీ సర్పంచి మొక్క వీరస్వామి, మైనంపాటి వీరారెడ్డి, ఉప్పల ఉపేందర్, పడిశాల వెంకటేశ్, ఐతగాని మహేష్, కుంభ వెంకటేశ్వర్లు, గంట వీరబాబు, మొక్క సత్యనారాయణ, మైనంపాటి రాంరెడ్డి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనారు.

